# VST INDUSTRIES LIMITED

## నీటి నిర్వహణ విధానం

పొగాకు మరియు సిగరెట్ ఉత్పత్తిదారులైన వి.యస్.టి. ఇండస్ట్రీస్ అనే మేము నీరు ఒక విలువైన ప్రధాన వనరు అని దానిని మనము బాధ్యతతో వినియోగించుకోనవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేయుచున్నాము.

వి.యస్.టి. ఇండస్ట్రీస్ ఈ క్రింద ఉదహరింపబడిన పద్ధతుల ద్వారా నీటి నిర్వహణ లక్ష్యాలను సాధించుటకు కట్టుబడియున్నది.

- అద్భుతమైన నీటి నిర్వహణ పద్ధతుల మరియు పాలనా వ్యవస్థల ద్వారా నీటి వనరులను రక్షించడం మరియు సంరక్షించడం.
- నీటి నిర్వహణలో నీటి వినియోగం సమర్థవంతంగా, సురక్షితంగా ఉందని మరియు అన్ని నీటి నిర్వహణ పద్ధతులు కర్మాగారానికి సంబంధించి అన్ని కార్యకలాపాలలో మరియు పరిసర ప్రాంతాలలో నీటి వనరుల స్థిరమైన నీటి నిర్వహణను ప్రోత్సహిస్తుంది.
- నీటి సంబంధిత న్యాయ చట్టాలను మరియు నియమాలను పాలింపు చేయడం ద్వారా మనకు కావాల్సిన నీటి వినియోగం స్థిర రూపకల్పన విధానానికి అనుగుణంగా నిర్ధారణ చేయడం.
- నీటి సంబంధిత విపత్తు ఆస్కారమున్న వ్యాపార అంశాలను, అవకాశాలను గుర్తించడం మరియు వాటిని అధిగమించడానికి, నివారించడానికి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం మరియు ఆచరించడం.
- నీటి వినియోగం, నిర్వహణ మరియు వ్యర్థజలాల విడుదలను కొలవడం మరియు నియంత్రణ చేయడం ద్వారా కార్యకలాపాల నుండి నీటి వనరులపై ప్రభావాలను తగ్గించడం.
- శుద్ధి చేయబడిన నీటిని తిరిగి వినియోగించడం మరియు రీసైక్లింగ్ ద్వారా తాజా నీటి యొక్క వాడకంను తగ్గించడం.
- అన్ని కార్యకలాపాలలో సురక్షితమైన నీరు, పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత ఉండేలా చూసుకోవడం మరియు పరిశుభ్రత సేవలను అన్ని కార్యకలాపాలలో అందించడం.
- సమర్థవంతమైన, ఆర్థికంగా లాభదాయకమైన నీటి నిర్వహణ మరియు ఉత్తమ పద్ధతుల ద్వారా కర్మాగారం మరియు సంబంధిత ప్రాంతాలలో నిరంతరం నీటి నిర్వహణ పని తీరును మెరుగుపర్చడం.
- సమర్థవంతమైన నీటి నిర్వహణ అమలు చేయడం మరియు సమ్మతి కోసం నీటి సంరక్షణ కార్యక్రమాలలో ప్రతి ఉద్యోగిని మరియు కాంట్రాక్టు కార్మికులను భాగస్వామ్యం చేయడం మరియు వారికి కావాల్సిన వనరులను అందించడం.
- వాటాదారులను మరియు కమ్యూనిటీలను నిమగ్నం మరియు భాగస్వాములను చేయడం ద్వారా నీటి యొక్క బాధ్యతాయుతమైన వినియోగంపై అవగాహన కల్పించడం మరియు సంరక్షణలను అందించడం.
- అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విధానాలకు అనుగుణంగా నీటి సంరక్షణ మరియు నిర్వహణ కార్యక్రమాల పురోగతిని మరియు పని తీరును పర్యవేక్షించడం, కొలవడం, నివేదించడం మరియు సంబంధిత వాటాదారులకు నీటి నిర్వహణ విధానం మరియు వాటి విజయాలను తెలియజేయడం.

ఈ పాలసీ విధానం దాని అనుకూలత కోసం కాలానుగుణంగా సమీక్షించబడుతుంది మరియు అవసరమైనప్పుడు సవరించబడుతుంది.

సవరణ : 02
తేది : 2 మార్చి 2026

పియూష్ శ్రీవాత్సవ
మేనేజింగ్ డైరెక్టర్